GOVT. DEGREE COLLEGE SADASIVPET

జ్ఞానమ్ సదాశివమ్


ప్రభుత్వ డిగ్రీ కళాశాల

సదాశివపేట, సంగారెడ్డి జిల్లా తెలంగాణ


మోక్ష సోపానాలు

ISBN NO.978-93-85132-95-7

# భారతీయ సాహిత్యం - అరిషడ్వర్గాలు

## అంతర్జాతీయ సదస్సు

తేది : 22-11-2020


ప్రధాన సంపాదకురాలు

డా|| ఎస్, బేబిరమణి

అసిస్టెంట్ ప్రొఫెసర్

తెలుగు శాఖాధిపతి,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట,

సంగారెడ్డిజిల్లా, తెలంగాణ రాష్ట్రము.





Scanned with ACE Scanner

ISBN No. 978-93-85132-95-7



# విషయసూచిక


1. డా॥ కాకునూరి సూర్యనారాయణ మూర్తి : శ్రీ మహాభాగవతము అరిషడ్వర్గ నివారణోపాయం 1

2. డా॥ కృష్ణవేణి : లకుమ నవలలోని అరిషడ్వర్గాలు 6

3. డా॥ ఒబిన్ని శ్రీహరి : ఆంధ్రమహాభారతం – అరిషడ్వర్గాల ప్రస్తావన 10

4. డా॥ కె.అరుణాబాయి : 'కావ్యాలు –అరిషడ్వర్గాలు శీర్షికన శ్రీనాధుని శృంగార నైషధములో అరిషడ్వర్గాలు 13

5. ఎమ్. రామలక్ష్మి : ఇందీవరాక్షుని కథ – క్రోధ పరిణామం 18

6. డా॥ ఎస్.పి.కృష్ణవేణి : వ్యష్టి, సృష్టి మరియు పరమేష్ఠి 21

7. డా॥ బూర్గుల స్వరూప : శకుంతలోపాఖ్యానం – అరిషడ్వర్గాలు 23

8. డా॥ ఏ.వేంకట ప్రసాద్ : వేమన పద్యాలు – అరిషడ్వర్గాలలో కామము 26

9. డా॥ చింతనోళ్ళ నర్సింహులు : వేమన పద్యాలు – అరిషడ్వర్గాలు 28

10. డా॥ రాచపాలెం పురందీశ్వరి : రామాయణం – అరిషడ్వర్గాలు 31

11. బిజ్జ నాగభూషణం : భారతీయ సాహిత్యం – అరిషడ్వర్గాలు 34

12. తంత్రవాహి శ్రీరామమూర్తి : ప్రబంధ కవులు చిత్రించిన అరిషడ్వర్గాలు 36

13. డా॥ బాచిమంచి వెంకటేశ్వర్లు : అరిషడ్వర్గాలు – వాటి ప్రభావం 38

14. టి. గౌరయ్య : ఇతిహాసాలు – అరిషడ్వర్గాలు 41

15. కాపర్తి స్వరాజ్యం : రామాయణంలో అరిషడ్వర్గాలు 43

16 డా॥ ఎస్ బేబీ రమణి : శశాంక విజయము – కామము వినాశహేతువు నిరూపణ 47

17. కె. అనూరాధ : మోహత్యాగమే ఉత్తమగతికి మార్గము – నిరూపణ 50

18. ఆర్. కోటమ్మ : అరిషడ్వర్గాలను జయించని దుర్యోధనుడు 52

19. ఎఫ్. భవాని : మదముచే వివేకము నశించుట – మతంగ చరిత్రముచే నిరూపణ 56

20. చిట్టెమ్మ : కోపము వివేకమును నశింపజేయుట – పర్వత నారదుల ద్వారా నిరూపణ 57

21. డా॥ పైడిపాటి ఉమానాథ శర్మ : శతక సాహిత్యంలో అరిషడ్వర్గాలు – పరిశీలన 58

22. యు. ఝాన్సీ : బుర్రకథలోని రంభ గర్వభంగం కథ – పరిశీలన 63


Scanned with ACE Scanner

# కోపము వివేకమును నశింపజేయుట – పర్వతనారదుల ద్వారా నిరూపించుట

శ్రీమతి బోయినపల్లి చిట్టెమ్మ
University of Hyderabad
Research Scholar

క్రోధము వివేకమును నశింపజేయును. ఈవిషయమును వివరించుటకు నారద పర్వతుల కథను చెప్పవచ్చును. ఈకథను శ్రీకృష్ణుడు ధర్మరాజునకు చెప్పినాడు. నారదుడు, అతని సోదరి కుమారుడైన పర్వతుడు ఒకనాడు భూలోక విహారమునకు వచ్చినారు. ఇరువురు తమ మనసులలో ఆలోచనలను ఎదుటి వారికి తప్పని సరిగా చెప్పవలెనని, అట్లు తమ ఆలోచనలను పంచుకొనని యెడల శాపమునకు గురి కావలెనను ఒప్పందమును చేసుకొనినారు. వారు ఒకనాడు సృంజయుడను రాజును చూచినారు. రాజువారినిభక్తితోపూజించాడు. వారు కొంతకాలము రాజమందిరమున వసించు కోరికను తెలిపారు.

సృంజయ మహారాజు సంతోషించి సుకుమారియను తన పుత్రికను పిలిచి, వారిని సేవించుమని కోరినాడు. సుకుమారి మిక్కిలి సౌందర్యవతి. నారదుని హృదయము ఆమెపట్లఅనురాగముతోస్పందించినది. కానీ ఆవిషయమును తెలుపలేక మనోవ్యధతో కృశించుచుండెను.

పర్వతుడు అదిగమనించి నారదుని మనోవేదనకు కారణము తన దివ్యదృష్టితో చూసి తెలుసుకొని కోపించినాడు. నారదునితో నీకు రాజకుమారిపై ప్రేమ కలిగిన విధమును నాకు తెలుపలేదు. కనుక ఒప్పందం ప్రకారము రాజ కుమార్తెతో నీకు వివాహమైన క్షణమే వానర ముఖుడవు కమ్మను శాపమును ఇచ్చుచున్నానని పలికినాడు. నారదుడు కూడా కోపించి నీవు స్వర్గలోకము ప్రవేశింపలేవని ప్రతిశాపమిచ్చినాడు. పర్వతుడా ప్రదేశమును విడచి ప్రజలు సేవించునట్లుగా వర్తించుచున్నాడు.

నారదుడు రాజు అంగీకారంతో సుకుమారిని పరిణయమాడగా, శాపముచే వెంటనే వానర ముఖుడైనాడు. సుకుమారి తన పతి రూపమునకు విరక్తి నొందక పతి వ్రతయై నారదుని సేవించుచున్నది. ఒకనాడు వనమునకు వచ్చిన నారదుని చూచి పర్వతుడు తనకిచ్చిన శాపమును మరల్చుమని కోరినాడు. మొదట నీవు నాకు శాపమిచ్చి నావు కావున నీవు ముందు మరల్చుమని నారదుడు పలుకగా, పర్వతుడు అంగీ కరించినాడు. ఇట్లు ఇరువురు పరస్పరము తమ శాపములను మరల్చుకొనినారు. పర్వతుడుమామతోమందిరప్రవేశముచేసినాడు. సుకుమారి భర్తను గుర్తించక పెడముఖం పెట్టినది. అంతట పర్వతుడు తమ శాప విధములు ఆమెకు తెలిపినాడు.

ఇట్లు క్రోధముచే పర్వత నారదులు తమ అమూల్యమైన జీవనంలో కొంతకాలము బాధలకు లోను కావలసి వచ్చినది. కనుక అరిషడ్వర్గములలో రెండవది యగు క్రోధమును విడిచి మోక్ష మార్గమునకు మార్గము సుగమము చేసుకొనవలెను.

ఆధారగ్రంథము:

శ్రీమహాభారతము – శాంతిపర్వము – ప్రథమాశ్వాసము



Scanned with ACE Scanner